


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఏప్రిల్ 10, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## 'కేసీఆర్‌ది సాగు భాష.. రేవంత్‌ది చావు భాష'

రేవంత్ పాలన గురించి ప్రజలకు అర్థమైంది: హరీశ్

## దేశానికి ఆదర్శంగా కులగణన

కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

వారి వాటా వారికి దక్కడంలో అవకాశం

అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి

రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్

అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్





## తిరుపతి-కాట్పాడి ట్రాక్ డబ్లింగ్‌పై ప్రధాని మోదీ ట్వీట్.. చంద్రబాబు

తిరుపతి-కాట్పాడి రైలు మార్గం డబ్లింగ్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

రూ. 1,332 కోట్ల నిధులు మంజూరు

ఏపీ, తమిళనాడు మధ్య రద్దీని తగ్గిస్తుందన్న మోదీ

వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్న చంద్రబాబు

తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. కేంద్ర మంత్రివర్గం తిరుపతి-పాకాల-కాట్పాడి రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య రద్దీని తగ్గించడంతోపాటు, యాత్రికులు, పర్యాటకులకు రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని మోదీ వివరించారు. అంతేకాకుండా సరుకు రవాణా సామర్థ్యాన్ని కూడా పెంచుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)

## బ్రిటిషర్ల కంటే బీజేపీ డేంజర్: సీఎం రేవంత్

వల్లభాయ్ పటేల్‌తో హృదయపూర్వక బంధం

మోదీ గ్యారంటీ దేశాన్ని విభజించడమే..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా



హైదరాబాద్: బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు చాలా ప్రమాదకరమైన వారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్లను తరిమి కొట్టినట్లే రాహుల్‌గాంధీ నాయకత్వంలో మనమంతా దేశంలో బీజేపీని ఓడించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ ఆలోచన విధానాన్ని కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ నేతృత్వంలో ముందుకు తీసుకుని వెళ్తుంటే.. ప్రధానమంత్రి మోదీ మాత్రం దేశ వ్యాప్తంగా గాడ్సే విధానాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సదస్సు 'న్యాయ్‌పథ్'లో బుధవారం సీఎం ప్రసంగించారు. 'గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉంది. దేశ ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణకు రాలేదు. అప్పుడు మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్‌తో మాకు హృదయపూర్వక బంధం ఉంది. వల్లభాయ్ పటేల్ మాకు స్వాతంత్ర్యం ఇస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని అందించారు. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒకటే చెబుతున్నా. మేము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం..అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు' అని రేవంత్ అన్నారు. 'రాహుల్‌గాంధీ తెలంగాణలోని రైతులకు ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 10 నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసి చూపించింది. మరో హామీ అయిన కులగణనను కూడా పూర్తి చేశాం. కేంద్రం జనగణనతో పాటు కుల గణన చేయాలనే డిమాండ్‌పై లోక్‌సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా రాహుల్‌గాంధీని మోదీ ప్రభుత్వం అడ్డుకుంది. మరోవైపు ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. ఏడాదికి రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని

(మిగతా 2వ పేజీలో)



## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు

గతంలోనే సస్పెండ్ చేసిన ఆర్‌పీఓ

ఇటీవల రెడ్‌కార్నర్ నోటీసు జారీచేసిన ఇంటర్‌పోల్

దీని ఆధారంగా రద్దుకు సిఫార్సు చేసిన హైదరాబాద్ పోలీసులు

సానుకూలంగా నిర్ణయం తీసుకున్న పాస్‌పోర్టు అధికారులు

హైదరాబాద్: అక్రమ ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు అయ్యింది. ఈయనపై ఇటీవల ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. దీని ఆధారంగా

(మిగతా 2వ పేజీలో)

## టారిఫ్‌లకు ట్రంప్ బ్రేక్

చైనా మినహా మిగిలిన దేశాలకు 90 రోజుల విరామం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆకస్మిక నిర్ణయం

డ్రాగన్‌కు మాత్రం సుంకాలు 125 శాతానికి పెంపు

యూఎస్‌పై 84 శాతం సుంకాలు: చైనా

నేటినుంచే అమల్లోకి వస్తాయని ప్రకటన




బీజింగ్/వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నట్టుండి వెనక్కు తగ్గారు. తన ఎడాపెడా టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచ మార్కెట్లు కుదేలవడమే గాక ఆర్థిక మాంద్య పరిస్థితులు తలెత్తడంతో పునరాలోచనలో పడ్డారు. చైనా మినహా 75 పై చిలుకు దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు బుధవారం ప్రకటించారు. "ఆ దేశాలు చైనా మాదిరిగా మాపై తిరిగి ప్రతీకార చర్యలకు పాల్పడలేదు. పైగా టారిఫ్‌లపై మాతో చర్చలకు ముందుకొస్తున్నాయి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా" అని సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. దాంతో భారత్ సహా ఆయా దేశాలకు తాత్కాలికంగా ఊరట లభించింది. భారత్‌పై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాలు విధించడం తెలిసిందే. లెసొతో (50 శాతం), మడగాస్కర్ (47), వియత్నాం (46), తైవాన్ (32), దక్షిణ కొరియా (25), జపాన్, ఈయూ (20) తదితర దేశాలపైనా భారీగా వడ్డించారు. బుధవారం అమల్లోకి వచ్చిన ఈ సుంకాలు 24 గంటలు కూడా గడవకముందే వాయిదా పడ్డాయి. అయితే ఆ దేశాలన్నింటిపైనా 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ మాత్రం కొనసాగుతుందని ట్రంప్

(మిగతా 2వ పేజీలో)

## కోలుకుంటున్న మార్క్ శంకర్

మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స

కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు

మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు



అమరావతి,ఏప్రిల్9 : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా

(మిగతా 2వ పేజీలో)

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం:ఎస్ఐ యాదయ్య

**ప్రజల దాహన్ని తీర్చే కార్యక్రమం చాలా గొప్పది**

**వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రాములు సహకారంతో ప్రారంభం**






చింతపల్లి(వార్త మిర్రర్): వివిఆర్ ఫౌండేషన్ సహకారంతో వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిఆర్ ఫౌండేషన్ సహకారంతో, ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ యాదయ్య, వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ప్రెస్ క్లబ్ సభ్యులను, వారికీ సహకరించిన వివిఆర్ ఫౌండేషన్ వారిని ఆయన అభినందించారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రాములు మాట్లాడుతూ, ప్రజలకు తన వంతు సేవలు అందించటం సంతోషంగా ఉందని, ప్రజల దప్పిక తీర్చే అవకాశం తనకు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.. ప్రజలకు తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కుంభం పుల్లారెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి మురళి, గోవింద్ రవి, వెన్నం శేఖర్, పున్నం భీమేశ్వర్, ఖలేద్, ఎర్ర జగన్, నల్ల శంకర్, ఉప్పల యాదయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అలీ, గౌరవ అధ్యక్షులు బాబన్న, కోశాధికారి గోవిందు ప్రసాద్, కమిటీ సభ్యులు సతీష్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.




# టారిఫ్‌లకు ట్రంప్ బ్రేక్




స్పష్టం చేశారు. చైనాపై మాత్రం ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "మాపట్ల, ప్రపంచ మార్కెట్ల పట్ల చైనా ఏమాత్రమూ గౌరవం చూపలేదు. పట్టు వీడి దిగి రావాల్సింది పోయి అర్థం లేని దూకుడుకు పోయింది" అంటూ తీవ్రంగా ఆక్షేపించారు. చైనాపై ఇప్పటికే విధించిన 104 శాతం సుంకాలను ఏకంగా 125 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. అవి తక్షణం అమల్లోకి వచ్చాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఒక దేశంపై అమెరికా విధించిన అత్యధిక సుంకాలు ఇవే కావడం విశేషం! ట్రంప్ దూకుడుపై తామేమీ చేతులు ముడుచుకు కూచోబోమన్న డ్రాగన్ దేశం అన్నంత పనీ చేసింది. అమెరికాపై మరో 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించింది. "ఇప్పటికే ప్రకటించిన 34 శాతంతో కలిపి గురువారం నుంచి అమెరికా ఉత్పత్తులన్నింటి మీదా 84 శాతం సుంకాలు వసూలు చేస్తాం. అవి గురువారం నుంచే అమల్లోకి వస్తాయి" అని పేర్కొంది. దాంతో పెద్దన్నల పోట్లాట కాస్తా ముదురు పాకాన పడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దాదాపు సగం మేరకు వాటా ఉండే అమెరికా, చైనా టారిఫ్‌ల యుద్ధం తారస్థాయికి చేరింది. మరోవైపు అమెరికా దిగుమతి చేసుకునే అన్నిరకాల ఆటో ఉత్పత్తులపైనా గత గురువారం నుంచే 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఇది ప్రస్తుతానికి కార్లపై మాత్రమే వసూలవుతున్నా మే 3 నుంచి ఆటో విడిభాగాలకూ వర్తించనుంది. దీనికి ప్రతీకారంగా అమెరికా ఆటో ఉత్పత్తులపై బుధవారం నుంచే 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు కెనడా కూడా ప్రకటించింది.

### తగ్గే ప్రసక్తే లేదు: చైనా

అమెరికా దుందుడుకు చర్యలను దీటుగా ఎదుర్కొంటామని, ఈ విషయంలో తగ్గే ప్రసక్తే లేదని చైనా కుండబద్దలు కొట్టింది. ఆ దేశంపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్టు చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్‌ను ఉటంకిస్తూ అధికార వార్తా సంస్థ జిన్‌హువా వెల్లడించింది. అంతేకాదు, "ఇప్పటికే ప్రకటించినట్టు మరో 12 యూఎస్ కంపెనీలను ఎగుమతి నియంత్రణ జాబితాలో చేరుస్తున్నాం. వీటితో పాటు మా అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ తైవాన్‌కు ఆయుధాల విక్రయం వంటి చర్యలకు దిగిన ఆరు అమెరికా సంస్థలను అనుమానాస్పద జాబితాలో చేరుస్తున్నాం" అని కమిషన్ ప్రకటించింది. అమెరికాది ఫక్తు ఏకపక్ష పోకడ అని దుయ్యబడుతూ చైనా శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఇరుదేశాల కీలక ప్రయోజనాలను పరస్పరం గౌరవించుకుంటూ సాగాల్సింది పోయి మతిలేని నిర్ణయాలు తీసుకుంటోందంటూ తూర్పారబట్టింది. అమెరికా టారిఫ్‌లను తీవ్ర తప్పిదంగా అభివర్ణించింది. అవి చైనా హక్కులను, ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయంటూ దుయ్యబట్టింది. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థలో బుధవారం అదనపు దావా కూడా వేసింది.

### హాలీవుడ్ సినిమాలపై నిషేధం

అమెరికాపై మరిన్ని ప్రతీకార చర్యలకు చైనా సన్నద్ధమవుతోంది. అందులో భాగంగా హాలీవుడ్ సినిమాలపై కూడా నిషేధం విధించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే వందలాది కోట్ల డాలర్ల విలువైన చైనా మార్కెట్ హాలీవుడ్‌కు దూరమవుతుంది. ఆ పరిశ్రమకు ఇది పెద్ద దెబ్బే" అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికా తర్వాత ప్రపంచంలో రెండో అతి పెద్ద సినీ మార్కెట్ చైనాయే. దీనితోపాటు అమెరికాపై చైనా పరిశీలనలో ఉన్న ఇతర ప్రతీకార చర్యలు...

చైనాతో వ్యాపారం చేస్తున్న అమెరికా సేవా రంగ సంస్థలపై ఆంక్షలు, నిషేధాలు సోయాబీన్ తదితర అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారీ సుంకాలు చైనాలో ఉన్న అమెరికా కంపెనీలపై అనుచిత మేధో సంపత్తి లబ్ధి అభియోగాలపై విచారణ

### ఈయూ అదనపు టారిఫ్‌లు

బ్రసెల్స్: అమెరికాకు యూరోపియన్ యూనియన్ కూడా మరో సుంకాల షాకిచ్చింది. ఈయూ స్టీల్, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ విధించిన 25 సుంకాలకు ప్రతీకార చర్యలు ప్రకటించింది. ఏకంగా 2,300 కోట్ల డాలర్ల విలువైన అమెరికా ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తున్నట్టు బుధవారం పేర్కొంది. ఇవి దశలవారీగా అమల్లోకి వస్తాయి. ఉత్పత్తుల పేర్లు చెప్పకపోయినా, కొన్నింటిపై ఏప్రిల్ 15 నుంచి, మరికొన్నింటిపై మే 15, ఇంకొన్నింటిపై డిసెంబర్ 1న సుంకాల వసూలు మొదలవుతుందని వివరించింది. "ఈయూపై అమెరికా సుంకాలు అన్యాయం ఇరుపక్షాలకే గాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకే హానికరం కూడా" అంటూ ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిషన్ దుయ్యబట్టింది. అమెరికా, ఈయూ వార్షిక వర్తక విలువ ఏకంగా 1.8 లక్షల కోట్ల డాలర్లు కావడం విశేషం! ఈ నేపథ్యంలో ట్రంప్‌కు హెచ్చరికగా మాత్రమే తాజా సుంకాలను ప్రకటించినట్టు భావిస్తున్నారు. ఈయూ ఉత్పత్తులన్నింటిపైనా ట్రంప్ 20 శాతం సుంకాలు విధించడం తెలిసిందే.

### దేశాలన్నీ కాళ్ల బేరానికి: ట్రంప్

తన టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచ దేశాలు విలవిల్లాడుతున్నాయని ట్రంప్ చెప్పుకున్నారు. "టారిఫ్‌లను తప్పించుకునేందుకు ఏం చేయడానికైనా సిద్ధమంటున్నాయి. దయచేసి ఒప్పందం చేసుకుందామంటూ కాళ్లబేరానికి వస్తున్నాయి" అంటూ గొప్పలు పోయారు. ఆ క్రమంలో ఓ బూతు పదాన్నీ అధ్యక్షుడు ఉపయోగించారు!

# 'కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్‌ది చావు భాష'

## రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది: హరీశ్



హైదరాబాద్ : దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలో బీఆర్ఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం కేసీఆర్ వైపు చూస్తోంది. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది. ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు. జీవో 58,59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టింది. రైతు రుణమాఫీ, 4వేల ఫించను సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయి. 13 లక్షల పేదల పిల్లలకు కళ్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రేవంత్ మాయ మాటలతో మోసం చేశారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ పడగొట్టారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్,ఇతర ఆదాయాలు తగ్గిపోయాయి.కేసీఆర్ చెట్టు పెడితే రేవంత్ రెడ్డి చెట్లు నరికాడు. చివరికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 4వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్‌దే. కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్ రెడ్డిది చావు భాష.ఢిల్లీలో ధర్నా,సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాందీ రాలేదు.రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది.. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు.దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. అన్ని వర్గాలు దివాళా తీశారు. మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు.కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి.ఏడాది తిరగకుండానే లక్షా50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారింది.. ధాన్యాగారంగా మారింది. ప్రజలు ప్రస్తుతం కేసీఆర్‌ను కోరుకుంటున్నారు. వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి' అని పిలుపు నిచ్చారు.



# కోలుకుంటున్న మార్క్ శంకర్

చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.



## తిరుపతి-కాట్పాడి ట్రాక్ డబ్లింగ్‌పై ప్రధాని మోదీ ట్వీట్.. చంద్రబాబు

రైల్వే సదుపాయాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ట్వీట్ పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. "తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ. 1,332 కోట్లు మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు, కేంద్ర మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టుతో తిరుపతి బాలాజీ ఆలయం, శ్రీకాళహస్తి శివాలయం , చంద్రగిరి కోట వంటి పవిత్ర స్థలాలను అనుసంధానం చేసేందుకు వీలవుతుంది. అంతేకాకుండా, ఇది వేలూరు, తిరుపతి వంటి విద్యా, వైద్య కేంద్రాలకు రాకపోకలను సులభతరం చేస్తుంది. ఇది వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, సిమెంట్, ఉక్కు పరిశ్రమల వృద్ధిని వేగవంతం చేస్తుంది. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు, ఈ లైన్ కనెక్టివిటీ, అభివృద్ధి యొక్క కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## బ్రిటిషర్ల కంటే బీజేపీ డేంజర్: సీఎం రేవంత్

గాలికి వదిలేశారు. రెండు కోట్ల మందికి రాకపోయినా మోదీ, అమిత్‌షాలకు మాత్రం పదవులు వచ్చాయి. రైతులు కనీస మద్దతు ధర, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 15 నెలలపాటు ఆందోళన చేసినా మోదీ ప్రభుత్వం కనీసం వారితో చర్చలు కూడా జరపలేదు. మోదీ మణిపూర్‌లో మంటలు రాజేశారు. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం చేశారు. మోదీ గ్యారంటీ దేశాన్ని విభజించడమే. కానీ రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో పేరిట 150 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.

### బీజేపీ ఓటమికి కంకణబద్ధులై వెళ్లాలి

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ ఎన్నో ఆందోళనలు చేసినా.. ఆయనపై ఏనాడూ లాఠీ ఎత్తలేదు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన ఆరునెలల్లోనే గాడ్సేలు తూటాలు పేల్చి ఆయన్ను పొట్టన పెట్టుకున్నారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు, మోదీ ఆలోచన విధానాన్ని అడ్డుకునేందుకే మనమంతా ఇక్కడ ఏకమయ్యాం. ఇక్కడకు వచ్చిన ప్రతి నాయకుడు, కార్యకర్త రానున్న ఎన్నికల్లో బీజేపీని ప్రతిచోటా ఓడించేలా కంకణబద్ధులై వెళ్లాలి. గాడ్సే భావజాలాన్ని ప్రచారం చేస్తున్న ప్రధాని మోదీని, బీజేపీని అడ్డుకుని దేశాన్ని రక్షించాల్సిన అవసరం అందరిపైనా ఉంది..' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు

పాస్‌పోర్టు రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్ పోలీసులు రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయానికి (ఆర్‌పీఓ) లేఖ రాశారు. దీంతో ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. టి.ప్రభాకర్‌రావు 2023 డిసెంబర్ 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసిన వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. అక్రమ ఫోన్‌ట్యాపింగ్ కేసు, తదితర పరిణామాలను గమనించిన ఆయన గత ఏడాది మార్చిలో తిరుపతి వెళ్లి అటు నుంచే చెన్నై మీదుగా అమెరికా వెళ్లిపోయారు. తనపై అరెస్టు వారెంట్ జారీ చేయొద్దంటూ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన సమయంలో ప్రభాకర్‌రావు తాను వైద్యం కోసం అమెరికా వచ్చానని, షెడ్యూల్ ప్రకారం 2024 జూన్ 26న తిరిగి వస్తానంటూ వివరణ ఇచ్చారు. ఆపై జూలైలో ఈ%-%మెయిల్ ద్వారా దర్యాప్తు అధికారి రాసిన లేఖలో తన ఆరోగ్యం మరింత క్షీణించిందని, ఇప్పట్లో తిరిగి రాలేనని స్పష్టం చేశారు.

## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

హైదరాబాద్,ఏప్రిల్9 : నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడెక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు- గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు-చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



## కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బి ఆర్ ఎస్ యువ నాయకులు ఎం.రవియాదవ్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రం సాధించిన తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ జాతిపిత ను బుధవారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం కు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, యువ నాయకులు మారబోయిన రవియాదవ్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం లో మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛాన్నీ అందించి తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు, యువత కోరుకుంటున్నారని ఆ దిశగా అందరం సమష్టి కృషితో అంకిత భావంతో కష్టపడి పనిచేస్తామని ఆయన కేసీఆర్ కు ఈ సందర్భంగా తెలియజేశారు.




## కుల గణన సర్వేలో పాల్గొన్న వారికి పేమెంట్ ఇప్పించండి.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ పరిధిలో జిహెచ్ఎంసి చందానగర్ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి కుల గణన సర్వే నవంబర్లో అన్ని ప్రభుత్వ రంగ శాఖల్లో ఉన్నటువంటి వాళ్ళందరూ తోటి సర్వే చేయించడం జరిగింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి బెస్ట్ జోన్ పరిధిలో ఉన్నటువంటి శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్లో అంగన్వాడీలో టీచర్స్ సర్వేలో పాల్గొనడం జరిగింది సర్వేలో భాగంగా ప్రభుత్వం 10000/- రూ నిర్ణయించింది ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి లో అంగన్వాడీ టీచర్ల సర్వేలో పాల్గొనడం జరిగింది కానీ నాలుగు మాసాలు కావస్తున్నా ఇప్పటివరకు అంగన్వాడి టీచర్లకు డబ్బులు రాకపోవడంతో బుధ వారం రోజు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ , శేరిలింగం పల్లి అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో డీసీ తో అన్ని శాఖలకు సంబంధించినటువంటి వాళ్లందరికీ డబ్బులు రావడం జరిగింది కానీ అంగన్వాడీ టీచర్లు మరియు ప్రైవేటు టీచర్లకు డబ్బులు పడే విధంగా చర్య తీసుకోవాలని కోరడం జరిగింది.



## కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదు బిఆర్ఎస్ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో జనవరి 13తారీకున బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం పైదాడి చేసిన చేసినందుకు మండలపార్టీ ఆదేశాల ప్రకారం నిరసనగా ధర్నా కార్యక్రమం పాల్గొన్నందుకు మాపై అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ లో అక్రమంగా కేసులు పెట్టడం జరిగింది. కానీ ఇలాంటి కేసులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్ని పెట్టిన ఇలాంటి తాటాకు కేసులకు భయపడేది లేదు మేము మా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఏ పిలుపునిచ్చిన పార్టీ బలోపేతానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తాము మరి ఈ అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ లో హాజరైన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పోలా ప్రవీణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ యువజన నాయకులు జనగాం మహేష్, అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాతుక అశోక్ యాదవ్, బిఆర్ఎస్ అనంతరం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శ శ్యామల చందు మోహన్ తుక్కాపురం మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, ఎలిమినేటి విట్టల్ రెడ్డి, అడ్డ గూడూరు పోలీస్ స్టేషన్లో హాజరై సొంత పూచికతో విడుదల అయినారు



## మృతిడి కుటుంబాన్ని పరామర్శించిన ముచర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి :–ఊర్కొండ మండలం జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ రాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు ముచర్ల జనార్దన్ రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ తక్షణ ఆర్థిక సహాయంగా రూ”5000 రూపాయలు తమ కార్యకర్తల ద్వారా అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కుటుంబానికి అన్ని రకాలుగా భరోసాగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ గజ మాలతో సత్కరించిన తుర్క కాశ కార్మిక సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 9:( వార్త మిర్రర్)తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ హైదరబాద్ లోని వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల తుర్కకాశ కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం తుర్క కాశ కార్మికులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మికులను గుర్తించి బండలు కొట్టుకుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న తుర్కా కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని కోరుతూ రాబోయే రోజుల్లో తమ గొంతు చట్ట సభలలో మా కార్మికులు పడే కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా వినిపించి తుర్క కాశ కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్ గ్రేషియా కల్పించాలి అని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మీకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాష్ట్ర మంత్రివర్గంలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కార్మికుల నాయకులతో మాట్లాడుతూ తుర్క కాశ



కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చట్టసభలలో కార్మికుల సమస్యల పై నా గొంతు కార్మికుల పక్షాన వినిపించి కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తానని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం అన్ని జిల్లాల కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని గ్రామాలలో సిపిఎం నిరసన

మిర్యాలగూడ ఏప్రిల్ 9:- (వార్త మిర్రర్) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో జప్తివీరప్పగూడెం, అట్లాప్, యాద్గార్ పల్లి, బాదలాపురం గ్రామాలలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.కేంద్రప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళల ఆర్థిక ప్రయోజనాల గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి పెట్టుకొని



వంట చేసుకుని పరిస్థితి కల్పిస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర పెంచడం వలన గృహ వినియోగదారులుపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వస్కుల సూర్యం, సీతారాములు, నీరజ, నాగరాజు, ఆంజనేయులు, నాగ హుస్సేన్, వెంకన్న, నరేష్, చిరంజీవి పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధర సామాన్యులపై మరో భారం

## ఎంసీపిఐయు ఆధ్వర్యంలో రాస్తారోకో

మిర్యాలగూడ ఏప్రిల్ 9:- (వార్త మిర్రర్) ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎంసీపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, నల్గొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై మరో భారం మోపిందన్నారు. దేశంలో వంట గ్యాస్ సిలిండర్ ధరలను మళ్లీ పెంచింది గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎంసిపిఐయు వ్యతిరేకిస్తుందన్నారు. పెంపు భారం ఉజ్వల యోజన (పిఎంయువై) కింద సబ్సిడీ పొందుతున్న లబ్ధిదారులు సబ్సిడీయేతర వినియోగదారులపై పడనున్నదన్నారు. ఇప్పటికే దేశంలో పెరుగుతున్న పలు వస్తువుల ధరలతో సతమతమవుతున్న సాధారణ ప్రజలు మోడీ సర్కారు వంటగ్యాస్ ధరలను అమాంతంగా పెంచడంతో దిక్కు తోచని స్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఎదురైన నష్టాలను పూడ్చుకోవాలని ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచిందన్నారు




ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతికూల ఆర్థిక, వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో మోడీ సర్కారు ధరల పెంపు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు పెట్రోలు, డీజిల్ పై రెండు రూపాయలు చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచిందన్నారు. కార్యక్రమంలో జ్యోతి, కిరణ్, వీరన్న, ఇమ్మా నియేల్, మౌనిక, ఆశీర్వాదం, ముత్తయ్య, ప్రశాంత్, బాబు, శీను పాల్గొన్నారు.



## జిలెల్లగూడ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన... సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 9 ...

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిలెల్లగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో ఒక విధమైన విధానం ప్రకారం ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ సహాయం అందేదని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఈ చెక్కులు ఏ విధంగా, ఏ నిష్పత్తిలో అందుతాయన్న విషయం అందుబాటులో లేదన్నారు. అప్పట్లో ఎంత అమౌంట్ వస్తుండేది, ఇప్పుడు ఎంత వస్తుందో ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఇప్పటికైనా స్పష్టమైన ప్రణాళికతో, సరైన విధానంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు తగిన రీతిలో, సమర్థవంతమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులు తదితరులు పాల్గొన్నారు.





## పార్ట్ టైం ఆధ్యాపకులను ఆసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అప్గ్రేడ్ చేయాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఏప్రిల్ 9.... తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలో వల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, నిజాం కళాశాల, సికింద్రాబాద్ పీజీ క శాశాల, యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలు, ఆర్ట్స్ కళాశాల మరియు సైన్స్ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఆధ్యాపకులను వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ గా అప్ గ్రేడ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో 21 లో పార్ట్ నెం ఆధ్యావకుల సర్వీస్ కు సంబంధించిన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్ట్ టైం ఆధ్యాపకులు 15వ తేదీ నుంచి విధులు బహిష్కరించి ఉద్యమంలో పాల్గొననున్నామని పేర్కొన్నారు.



## ప్రధాన సర్కిల్లలో ఉన్న నిర్మాణాల సైజు తగ్గించి ప్రమాదాలను నిలువరించాలి

మిర్యాలగూడ ఏప్రిల్ 9:-(వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్, తడకమళ్ళ క్రాస్ రోడ్డు, రాంచంద్రగూడెం వై జంక్షన్ లలో గల ఫౌంటెన్స్ వృత్తాలు (సర్కిల్స్)అధిక పరిమాణంలో ఉండటం వాహనదారులకు ఇరుకుగా, ప్రమాద కరంగా నిర్మించడంతో వాటి పరిమాణం తగ్గించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తం సైజ్ తగ్గించాలని, ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయిం చాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి కె.రాజశేఖర్రాజు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్,డిఇఇవెంకన్న,ఆర్అండ్బిఅధికారులుకాంగ్రెస్నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## షూట్ల బూట్ల బ్లూ షర్ట్స్ జై భీమ్ ర్యాలీ కరపత్రం విడుదల

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9 ....డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే షూట్ల బూట్ల జై భీమ్ ర్యాలీ కరపత్రం ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ మీసాల మల్లేష్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోలు రాములు మరియు జై భీమ్ ర్యాలీ కన్వీనర్ల చేతుల మీదుగా ఈరోజు హబ్సిగూడ లో విడుదల చేయడం జరిగింది. ఏప్రిల్ 14 నిర్వహించే ఈ ర్యాలీకి తెలంగాణ వ్యాప్తంగా లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సవ కమిటీ కన్వీనర్ గజ్వెలి మల్లికార్జున్,డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బోరెల్లి సురేష్, కొమ్ము తిరుపతి, వరలక్ష్మి, చాగంటి శేఖర్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి.. ఓయూ ప్రొఫెసర్ విసి కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9.... ఓయూ ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేస్తానని ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ పేర్కొన్నారు. ఓయూ లోని మూడు నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఓయూ లోని నాన్ టీచింగ్ హాల్ లో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓ ఎస్ డి ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, మైనార్టీ సెల్ డైరెక్టర్ డా.హమీదాభి తోపాటు యూనియన్ నాయకులు హాజరయ్యారు. ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు టి శివశంకర్, జనరల్ సెక్రటరీ అక్బర్ బేగ్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎస్. నాగరాజారావు, జనరల్ సెక్రెటరీ ఎస్. విజయ్ కుమార్, ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమయ్య, జనరల్ సెక్రెటరీ రవి, మూడు సంఘాల నాయకులు బిక్షపతి, ఖలీల్ ఖాన్, రాజేశ్వరరావు, రాజేష్, గోపాల్, మహమ్మద్, మెహతాబ్, మల్లేష్, ఎండి అబ్దుల్ జలీల్, కృష్ణయ్య, ఇక్బాల్ హుస్సేన్, సరోజ, సాంబయ్య, శంకరయ్య, అశోక్ కుమార్, భూమారావు, శంకర్ నాయక్, యూసుఫ్ పాషా, రాకేష్ తోపాటు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల దాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మార్పు తీసుకొస్తామన్న కాంగ్రెస్ స్పష్టమైన మార్పు తీసుకొచ్చిందా?**

**వేసవిలో ప్రజలు దాహార్తిగా ఉన్నా, ప్రభుత్వానికి చలనం లేకుండా పోయింది.**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 9 ...మహేశ్వరం నియోజకవర్గంలో బుధవారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆర్కేపురం డివిజన్, ఎన్టీఆర్ నగర్ (జిహెచ్ఎంసి పరిధి 20 వ డివిజన్ )లో గడచిన 10 సంవత్సరాలుగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నీరు నిరంతరంగా అందింది. కానీ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గడిచిన 3 నెలలుగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది.ఈ మండువేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరం. ప్రజలు నిలదీసిన తర్వాతే అధికారులు స్పందించాల్సి వస్తుందా? ప్రజల ఆకాంక్షల మేరకు మార్పు తీసుకొస్తామన్న ప్రభుత్వం, కనీసంగా తాగునీటి లాంటి ప్రాథమిక అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితిలో ఉంది. అయినా ఇప్పుడు అయినా అధికార యంత్రాంగం కళ్లతెరిచి, తక్షణమే తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ సంబంధించిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కిష్టంపేట అంగన్వాడీ కేంద్రంలో నేత్ర పరిక్షలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 9

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట అంగన్ వాడి కేంద్రం లో ఆరోగ్య కంటి పరిక్ష నిర్వహించారు. డాక్టర్ రవలి 0-6 సం పిల్లలకు ఆరోగ్య నేత్ర పరిక్ష చూడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేత్రపరీక్షలు నిర్వహించడం ద్వారా, వారికి కంటి సంబంధిత సమస్యలు ఉంటే త్వరగా గుర్తించి చికిత్స చేయించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్, సిడిపిఓ మమత, సూపర్ వైజర్ రాధ, ఏఎన్ఎం జ్యోతి, గౌతమి, అంగన్ వాడి టీచరు అన్నపూర్ణ, యూసుఫాబేగం (దివ్య), తల్లులు, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సందర్భంగా కరపత్రం ఆవిష్కరించిన బహుజన వాది డా. వివేక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9..... హైదరాబాద్ లో

తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన మేధావి డాక్టర్ వివేక్ పాల్గొన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ వివేక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీఎస్ఎఫ్ సెక్రటరీ రమేష్ నాయుడు, లీగల్ ఫోరం కరణ్, కోట ప్రభాకర్, కుమ్మరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ వేడుకలు

**మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన**

**హాజరైన గుమ్మడి వెన్నెల, రియాజ్, మోతె శ్రీలత శోభన్ రెడ్డి, రోహిన్ రెడ్డి, రితేష్ రావు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9 .....అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు రక్తదానం చేసేవారు ప్రాణదాతలతో సమానమని రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలగద్దర్, గ్రంధాలయ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి అన్నారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అధ్యక్షుడు మేడ శ్రీను ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. రక్తదానం చేయడం ద్వారా శరీరానికి ఆరోగ్యం కలుగుతుందని, అపోహలను నమ్మొద్దని, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం గత 55 ఏండ్లుగా ఎన్ ఎస్ యు ఐ అలుపెరగని పోరాటం నడుపుతుందన్నారు. యువత మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రితేష్ రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డి,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉషా కిరణ్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి నిర్మలారెడ్డి అక్క,జేఏసీ రాష్ట్ర కన్వీనర్ శ్రీరాం శివ కుమార్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి రచనా రెడ్డి,సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్ల రమేష్,ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్‌లి రావు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు, హెచ్ సి యు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మరియు హైదరాబాద్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఎన్ ఎస్ యు ఐ, ఓయూ ఎన్ ఎస్ యు ఐ నాయకులు వికాస్ యాదవ్, సాయి ఓంకార్ గౌడ్ ,రాణి రాథోడ్ ,మోహన్, శంకర్, సురేష్, అభిలాష్, వీరు, అనిల్, కృష్ణ, రవి, రామచందర్, విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు విద్యార్థులు పరిశోధక విద్యార్థులు ప్రజా సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# ఇస్లావత్ రవి కి డాక్టరేట్ అందించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం

**కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన రవి**

**అభినందనలు తెలిపిన మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ శ్రీను నాయక్**



దేవరకొండ ఏప్రిల్ 09 వార్త మిర్రర్ ::దేవరకొండ మండలం దుబ్బ తండ కు చెందిన ఇస్లావత్ రవి హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్ పట్టాను ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అందుకున్న అందుకున్న సందర్భంలో దుబ్బ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ చంద్రీ లక్ష్మణ్ నాయక్, మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ హార్దిక శుభాకాంక్షలు ఈ సందర్భంగా మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బ తండా కు చెందిన ఇస్లావత్ రవి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఎం ఉపేందర్ కుమార్ పర్యవేక్షణలో హైబ్రిడ్యూనింగ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఐడెంటిఫికిటీ ఆన్ ఆఫ్ మార్వలెస్ ఆండ్రాయిడ్ అప్లికే టీమ్స్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్ పట్టాను అందుకోవడం గర్వించదగ్గ



విషయమని ఆయన అన్నారు. డాక్టరేట్ పొందిన విస్లావత్ రవి ప్రస్తుతం హైదరాబాదులోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. అదేవిధంగా సామాన్య గిరిజన కుటుంబంలో పుట్టి గౌరవ డాక్టరేట్ పొందిన గిరిజన ఆణిముత్యం అని మన పట్టుదలతో స్వశక్తితో ఎదిగి ఉన్నత లక్షలతో ఈ స్థాయికి చేరడం ఆనందదాయకమని వారు అన్నారు. డాక్టరేట్ రావడానికి ఆయా గ్రామాలలో వారి బంధువులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలుపు తూ అర్థం వ్యక్తం చేశారు అనీ వారు తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సాంవిధాన్ యాత్రలో ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 9 ...మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆవుల యాదయ్య కాకి ఈశ్వర్, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య, ఆధ్వరంలో జై బాపు జై భీమ్ జై సాంవిధాన్ యాత్ర చిన్నతుప్పర, పెద్దమ్మతండ, నల్లచెరువుతండ, మాణికమ్మగూడ, గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రక్రియ మొదలుపెట్టింది అన్నారు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమానత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ శ్రేణులు బిజెపి చేసినటువంటి కుట్రలు ప్రజలకు తెలియ జేశాల్సిన బాధ్యత మనదే అని ఆయన ఇది ఒక కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ ఈ యొక్క కార్యక్ర మాలను విజయవంతం చేయాలని మనవి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే అని ఆయన సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమం , ఏ బ్లాక్ ప్రెసిడెంట్ హరికిషన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి యాచారం జంగయ్య,మంత్రి అంజయ్య, మంత్రి బాల్ రాజ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, చిన్న తుప్పర మాజీ సర్పంచ్ గొల్లపల్లి శీను,



పడకండి పెద్ద నరసింహ, మణికొండ అంజయ్య, రాజు నాయక్, విట్టల్ నాయక్, అర్చన నాయక్, వార్తవత్ నరసింహ నాయక్, నాగారం మాజీ సర్పంచ్ కావలి దశరథ,మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్,మహేశ్వరం నియోజవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ నడికుడ శివ, మహేశ్వరం మండలం ఎస్ సి సెల్ అధ్యక్షులు పెండ్యాల బాల్ రాజు, అధ్యక్షులు,నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు అన్వర్ నరసింహ శ్రీశైలం,పైజల్,సిద్ధులు, నందిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు షరీఫ్, పెద్దతండ అధ్యక్షులు రాజు,ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లె కుమార్, మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు లాజర్,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లార్ రాజు,అమీర్పేట్ గ్రామశాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్, అమీర్పేట్ వెంకటేశ్వర్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆవుల రమేష్, డబిల్గూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్, మాణిక్యమ గుడా గ్రామ శాఖ అధ్యక్షులు లోకేశ్వర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వడ్డేమోని దావీదు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఈదులగూడెం అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్ష కార్యక్రమం

మిర్యాలగూడ ఏప్రిల్ 9:-( వార్త మిర్రర్) మహిళా శిశు సంక్షేమ శాఖ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ ఈదులగూడెం అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం బుధవారం నిర్వహించారు. సూపర్వైజర్ నాగమణి గర్భిణీ బాలింతలకు గర్భంలో శిశువు పడ్డ నుండి జననం వరకు 270 రోజులు గర్భిణీ పోషక విలువల ఆహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందనీ బిడ్డ పుట్టిన గంటలోపే వచ్చే ముర్రు పాలను పట్టిస్తూ 6నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే తగించాలన్నారు. ఎటువంటి పానీయాలు తాపించకుండా 7వ నెల నుండి బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టీ ప్రతిరోజు బిడ్డ తీసుకునే ఆహారాన్ని మోతాదు పెంచుతూ 24 నెలల వరకు అనగా 2సంవత్సరాలు (730) రోజులు మొత్తం 1,000 రోజుల వరకు జాగ్రత్త కాపాడుకుంటే బిడ్డ ఆరోగ్య పోషణ పరిస్థితి చాలా చురుగ్గా ఉంటుంది లేకుంటే లోప పోషణకు గురయ్యి శిశు మరాణాలకు దారితీస్తుందనీ గర్భస్థ శిశువు నుండి 2సంవత్సరాల వరకు, 1,000 రోజులు చాలా ముఖ్యమైన రోజులన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి సిహెచ్.రామానుజమ్మ, జి.రజిత, ఎం.లలితమ్మ, హెల్పర్స్ ఆశా వర్కర్స్ నవ్య, స్రవంతి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలికలు, మహిళలు పాల్గొన్నారు



## నేరేడు గొమ్ము లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై అవగాహన

నేరేడు గొమ్ము ఏప్రిల్ 09 వార్త మిర్రర్

నేరేడు గొమ్ము మండలం లో ఎంపీడీవో ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ ప్రాజెక్ట్ అధికారి చంద్రకళ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. అదేవిధంగా పోషణ పక్వాడ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం యొక్క కార్యక్రమమని థీమ్ పోషణ పక్వాడ మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని పోషక హార లోపాన్ని పరిష్కరించుకోవడానికి భారత ప్రభుత్వం చేస్తున్న నిరంతర నిబద్ధతలో భాగంగా మహిళ శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కొన్ని కీలక అంశాలపై కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని కీలక అంశాలు మొదటి 1000 రోజుల పై అవగాహన పోషణ ట్రాక్టర్ యొక్క లబ్ధిదారుల మోడల్స్ ప్రజాదారణ సామ్ మామ్ ఎస్ఎస్ ఎస్పీ ద్వారా పోషక లోప నిర్వహణ పిల్లల్లో ఉబకాయా జీవనశైలి భోజన పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని వారన్నారు. జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలు గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు పోషకాహార స్థితిని మెరుగుపరచడం పోషణ రక్తహీనతను తగ్గించడం పోషకాహారపై అవగాహన పెంచడం పై ప్రజలతో భాగ్యసభ అవుతూ ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలుపరచాలని ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల ఎంపీడీవో శ్రీధర్ ఎమ్మార్వో ఉమాదేవి ఎంపీ ఓ ఏపీఎం నాగలీల ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ మండల పంచాయతి సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలి

### సామాజిక కార్యకర్త : దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 09

సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలని కోరుతూ పేద , మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని పేద ప్రజల ను దృష్టిలో ఉంచుకొని పెంచిన వంట గ్యాస్ ధర ను వెంటనే తగ్గించాలని కోరుతూ సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ కేంద్ర ప్రభుత్వానికి పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను. గ్యాస్ సిలిండర్ ను ప్రజలకు ఇంటి దగ్గర సప్లై చేయకుండా రోడ్డుమీద వేసి గ్యాస్ ధర కాకుండా అదనంగా 50 రూపాయల నుంచి వంద రూపాయలు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీల పై అధికారుల స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను...



## వంశీ రబ్బర్ ప్రైవేటు లిమిటెడ్ కార్మికుడు అనారోగ్యంతో మృతి

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 09

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వంశీ రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మిక నాయకుడు కే ఎన్ మూర్తి వంశి రబ్బర్ లో కార్మికునిగా 1996 సంవత్సరంలో చేరి అక్కడి కార్మికుల సమస్యల సాధనకై పోరాడి కార్మిక సంఘ నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మూర్తి కి భార్య ఇద్దరు కూతుర్లు,గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు మరణించడం జరిగింది. మూర్తి భౌతిక కాయంపై సిఐటియు జెండా కప్పి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,సందగళ్ళ సతీష్ గౌడ్,నాయకులు బండారు నరసింహ,భాండ్లపల్లి స్వామి,తూర్పునూరి మల్లేష్,యుగంధర్ రెడ్డి,బి మల్లేశం,కొత్త సత్తయ్య,బత్తుల రమేష్,ఏ వెంకటేశ్వర్లు,గోపాల్ రావు,బాతరాజు గణేష్,బోరం కృష్ణారెడ్డి, అమ్మనగంటి శంకర్,కలకుంట్ల శివ,తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.



## ఓయూ అంబేద్కర్ స్మారక లైబ్రరీలో

### ఆర్వోయూవీ ప్లాంట్ ను ప్రారంభించిన ఓయూ విసి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9 ....విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందించే ఉద్దేశంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారక లైబ్రరీలో భారతీయ స్టేట్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్వోఏ యూవీ ప్లాంట్ ను ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ప్రారంభించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద విద్యార్థుల సౌకర్యార్థం ఎస్బీఐ ముందుకు రావటం సంతోషమని ప్రొఫెసర్ కుమార్ అభినందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంక్షేమం కోసం ముందుంటుందని.. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద మరిన్ని మౌళిక వసతులు కల్పించేందుకు వివిధ సంస్థలు ముందుకు రావాలని కోరారు. లైబ్రరీలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ఉదయం 8:45 నుంచి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుందని లైబ్రేరియన్ డాక్టర్ అచలా మునిగల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్, మౌళిక వసతుల విభాగం డైరెక్టర్ ఆచార్య డి.రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ ఎస్. యాదగిరి, డాక్టర్ ఎ.ఎస్ చక్రవర్తి, కె. విట్టల్ నాయక్, ఎస్బీఐ ప్రతినిధులు ఎం. సురేష్ కుమార్, శ్రీమతి శివంగీ కుమార్, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య కు ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 9

జగిత్యాల రూరల్ మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన చిట్యాల భూమయ్య, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా అల్లీపూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంబారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మున్నూరు కాపు కులం లో జన్మించి సాధించిన ప్రభుత్వ ఉద్యోగంలో అంచెలంచెలుగా ఎదిగి తనతో పాటు తన మున్నూరు కాపు కులానికి వన్నెతేచ్చారన్నారు. ఇలాంటి మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు. అనంతరం మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు ఎంబారి రాజిరెడ్డి, ఎంబారి రాకేష్, సభ్యులు మండ రవి, రాజిరెడ్డి, ఎంబారి మల్లేశం, కమలాకర్, జక్కుల గంగారెడ్డి, బెజ్జరాపు రవి తదితరులు చిట్యాల భూమయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలపై ఖాళీ సిలిండర్లతో నిరసన

దేవరకొండ ఏప్రిల్ 09 వార్త మిర్రర్ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసన గా బుధవారం దేవరకొండ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాడ్ వద్ద నిరసన ధర్నా చేయడం జరిగింది ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ చర్య 'మూలిగే నక్కపై తాటి పండు పడిన' చందంగా ఉందని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజ లకు మేలు చేయడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని ఆయన విమర్శించారు. కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు బడా పారిశ్రా మికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజల మీద మాత్రం ఆర్థికభారం మోపుతుందని,ఎల్పిజి సిలిండర్లుపై సాధారణ వినియోగదారులకు ఇచ్చే రూ.250లు సబ్సిడీని వెంటనే పునరుద్ధరించాలని కోరింది. శుద్ధమైన వంట గ్యాస్ కావాలని కోరుకోవడం విలాసవంతమైన జీవితమేమీ కాదని, అది ప్రజల మౌలిక అవసరం, ప్రజలహక్కు అనీ స్పష్టం చేసింది. మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు దేశంలో రోజు రోజుకూ అసమానతలను మరింత లోతుగా పెంచుతున్నాయని "ఎల్పిజి పై రూ.50 లు ధరను కేంద్రం పెంచింది. ఈ పెరిగిన భారాన్ని ఉజ్వలపథకం కింద వంటగ్యాస్ సిలిండర్లు తీసుకున్న పేద లబ్ధిదారులపై కూడా పడేశారు. ఉజ్వలపథకం కింద గ్యాస్ కనెక్షన్లు తీసుకున్న లబ్ధిదారులకు సిలిండరు ధరను రూ.500 నుండి రూ.550 లకు పెంచారు. సాధారణ వినియో గదారులు చెల్లించే సిలిండరు ధరను రూ.803 నుండి రూ.853లకు పెంచారు. ఇప్పటికే దేశంలో లక్షలాదిమంది ప్రజలు పెరిగిన ఆహార ద్రవ్యోల్బణం, ఆదాయాలు తగ్గిపోవడం, ఇంధన ధరల పెరుగుదల వంటి సమస్యలతో కకావికలమవుతున్నారు, ఇప్పుడు యాభై రూపాయలు అదనపు భారం కార్మికవర్గ జీవన భృతిపై మరోసారి దాడి చేయడమేనని పార్టీ విమర్శించింది. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండీ వంటగ్యాస్ సిలిండరు ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి,




ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు చరిత్రాత్మకస్థాయిలో క్షీణస్థాయిలో ఉన్న ప్పుడు కూడా వంటగ్యాస్ ధరలు మనదేశంలో బాగా పెరిగాయి, ముడిచమురు ధరల తరుగుదలవల్ల కలిగే ప్రయోజ నాన్ని సామాన్య ప్రజలకు వర్తింపజేయకుండా చమురు కంపెనీ లకు, ప్రైవేటు కార్పొరేట్లకు కట్టబెట్టిన మోదీ ప్రభుత్వం ఎల్పిజి సబ్సిడీ వ్యవస్థను పూర్తిగా లేకుండా చేసింది. దీనివల్ల పేదలు, మధ్యతరగతి వర్గాలు మార్కెట్ ఒడిదొడుకుల బారిన పడి అతలాకుతలమవుతున్నారు. దీనికితోడు ఇప్పుడు ప్రభుత్వం మరోసారి పెట్రోలు, డీజిలుపై ఎక్సైజు సుంకాలను పెంచింది, ఆర్థిక వ్యవస్థ సమస్యలవలయంలో చిక్కుకున్న తరుణంలో కూడా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఈ పరిస్థితుల్లో సామాన్య, పేద ప్రజ లపై భారాలు వేయవద్దని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు దేప సుదర్శన్ రెడ్డి, పోలె వెంకటయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,పార్టీ,ప్రజా సంఘాల నాయకులు పల్లా రంగారెడ్డి ఎండి మైనోద్దీన్,నూనె వెంకటేశ్వర్లు, మోగిల్లా వెంగళయ్య,కిన్నెర యాదయ్య,ఎనమల నవీన్, నీలా వెంకటయ్య,సంకెపల్లి మోహన్ రెడ్డి,తోటపల్లి నాగేష్,కిన్నెర భారీములు,గంగలి పుల్లయ్య, ఎలిమినేటి ఉస్సేన్,జూలూరి మహేష్,గంగలి పార్వతాలు ,అలామోని మల్లయ్య, జూలూరి జ్యోతిబసు,కేశమోని సత్తెమ్మ, నూనె కృష్ణవేణి,పల్లె వెంకటమ్మ, కిన్నెర అలివేలు,నూనె రమణమ్మ,ఎండి ఖాజబి,అల్వాలా లక్ష్మమ్మ,పల్లె మున్నీ,కె మహేష్, అమీనా, వజ్రమ్మ, రజియా,శమలమ్మా, ముత్తమ్మ, వెంకటమ్మ,మల్లమ్మ, మణెమ్మ, అంజమ్మ, తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత::డాక్టర్ జూలూరు ధనలక్ష్మీ

దేవరకొండ ఏప్రిల్ 09 వార్త మిర్రర్ :దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది అని ఈ ఉద్దేశ్యంతో, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పీసీసీ ఆదేశాల మేరకు నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం లో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్నినారాయణ్ ఖేడ్ నియోజకవర్గా ఎమ్మెల్యే పటోళ్ల సంజీవ రెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ టీజీ ఐఐసి చైర్మన్ సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జైహీరాబాద్, నారాయణ్ ఖేడ్ నియోజక వర్గాల కోఆర్డినేటర్ డాక్టర్ జూలూరు ధనలక్ష్మీముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు..ఈ సందర్భంగా డాక్టర్ జూలూరి ధనలక్ష్మి మాట్లాడుతూ%ొభారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు..చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ధనలక్ష్మీ కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం



ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..




## కాంగ్రెస్ పార్టీ గుర్రంబోడు రైతులకు ఇచ్చిన హామీని మరిచారు..

### గుర్రంబోడు తండా భూ పరిరక్షణ సమితి అధ్యక్షులు బాలాజీ పవర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9 ....కాంగ్రెస్ పార్టీ గుర్రంబోడు రైతులకు ఇచ్చిన హామీని మరిచారనీ గుర్రంబోడు తండా భూ పరిరక్షణ సమితి అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ బాలాజీ పవర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాల గడుస్తున్న కానీ గుర్రంపోడు రైతులకు ఇచ్చిన హామీని మరిచారని ఆరోపించారు. హుజూర్ నగర్ ప్రాంతం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఆరుసార్లు ఎమ్మెల్యేగా చేసింది ఇక్కడి ప్రజలే అని గుర్తు చేశారు. అయినా కూడా ఇక్కడ ప్రజల బాగోగులు, సమస్యలను ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హుజూర్నగర్ పర్యటనలో గుర్రంపోడు సమస్య పై కనీసం మాట్లాడకపోవడం విచారకరమన్నారు బీఆర్ఎస్ హయాంలో కనీసం కలెక్టర్ విచారణ చేసి ఇద్దరు ఎమ్మార్వోలను సస్పెండ్ చేశారని, అసెంబ్లీలో కేసీఆర్ గుర్రం బోర్డు సమస్య మీద మాట్లాడారు కానీ కాంగ్రెస్ కనీసం స్పందించకపోవడం గిరిజనులను అవమానించడమే అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్రంపోడు సమస్య పరిష్కరిస్తానని హామీని నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 9: ఈ నెల 14న శాంతినగర్ చౌరస్తాలో నిర్వహించతలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక, కరపత్రాన్ని బుధవారం లాలాపేటలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంజరీ నర్సింగ్ హెూమ్ అధినేత, అంబేద్కర్వాది డాక్టర్ ఆంజనేయులు ముఖ్యతిథిగా పాల్గొని ఉత్సవాల ఆహ్వాన పత్రిక, కరపత్రాన్ని ఆవిష్కరించారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ బోధనలను ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారంలోకి తీసుకెళ్లాలనీ ఈ సందర్భంగా డా. ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు ముత్యాల గీతాదయాకర్రావు, కుమార్ షాను జితేందర్ తదితరులున్నారు.



## ఈవీఎంలకు వ్యతిరేకంగా జైల్ భరో....

### బహుజన ముక్తి పార్టీకి మద్దతుగా నిలిచిన బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...

బహుజన ముక్తి పార్టీ, బాంసేఫ్ ఆధ్వర్యంలో ఈవీఎంలకు వ్యతిరేకంగా బహుజన జాతీయ నాయకులు దాసు రామ్ నాయక్ నేతృత్వంలో కొనసాగిన జైలు భరో కార్యక్రమంలో అరెస్టు అయ్యి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న కార్యకర్తలకు బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా అనుమానాలు రేకెత్తుతున్న తరుణంలో ఈ పరంపరను నిలిపివేసి బ్యాలెట్ బాక్సులలో ఓట్లను లెక్కించాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు.. త్వరలో జరగబోయే దేశ జనాభా గణనలో కులాల వారీ గణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని తెలంగాణలో ఈడబ్ల్యూఎస్ అమలును ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ కార్యదర్శి అంసోల్ లక్ష్మణ్, బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షురాలు తాళ్ల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## 108 అంబులెన్స్ లో ప్రసవం చేసిన సిబ్బంది.. తల్లి, బిడ్డ క్షేమం

మిర్యాలగూడ ఏప్రిల్ 9:-( వార్త మిర్రర్) త్రిపురారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉన్న 108 వాహనం బుధవారం ఉదయం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన అలివేలు పురిటి నొప్పులతో బాధపడుతున్నారని బుధవారం ఉదయం 5గంటల 30 నిమిషాలకు ఫోన్ రావడంతో అక్కడికి వెళ్లిన అంబులెన్స్ సిబ్బంది బ్రహ్మీ అంబులెన్స్ లోనే అలివేలు కాన్పు నిర్వహించడం మగ బిడ్డకు జన్మనివ్వడంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటి బ్రహ్మీ తెలిపారు త్రిపురారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు 108 వాహన సేవలు వినియోగించుకోవాలని ఈఎంటి బ్రహ్మీ, డ్రైవర్ అజ్జ, కుమార్ లు తెలిపారు. అనంతరం వారిని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.